అభివృద్ధిని చూసి ఓటు వేయండి


శింగనమలలో రోడ్డు షోకు భారీగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు


మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

- తప్పుడు వాగ్దానాలిస్తున్న చంద్రబాబును నమ్మకండి
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, వీరాంజనేయులు

శింగనమల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశాం. ఎన్నో సంవత్సరాల ప్రజల కల అయిన శింగనమల చెరువు లోకలైజేషన్‌ను చేయించాం. అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. మంగళవారం వారు మండలంలోని పెద్దమట్లగొంది, గోవిందరాయునిపేట, శింగనమలలో రోడ్డు షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్దమట్లగొంది గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులుకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అక్కడి నుంచి గోవిందరాయునిపేట గ్రామంలో ప్రచారం చేశారు. అనంతరం శింగనమలకు వచ్చారు. గ్రామం మొదట్లోనే వాల్మీకి వీధి వద్ద ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు షో చేపట్టారు. వాల్మీకి గుడి వద్ద అనంతపురం, శింగనమల హమాలీలు భారీ పూలహారం వేసి స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ రోడ్డు షో నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద బహిరంగ సభ నిర్వహించారు. బహిరంగ సభకు పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అధ్యక్షత వహించగా, ఉమ్మడి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ రాగే పరుశురాం, ఎస్టీ సెల్ నాయకులు శంకర్‌నాయక్, డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి హాజరయ్యారు. ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ చంద్రబాబు తప్పుడు హామీలిచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, ఆయన మాటలు నమ్మొద్దన్నారు. జగనన్న మాట ఇస్తే తప్పరని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతో మంది ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రి పదవులు అలంకరించారని, కాని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి 50 ఏళ్ల చరిత్ర కలిగిన శింగనమల చెరువును లోకలైజేషన్ చేయించి చరిత్రలో నిలిచారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన చేపట్టారన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శింగనమలలో ఇంటింటి ప్రచారం

శింగనమలలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాముడు, రాధాకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, శివమ్మ, భాస్కర్‌రెడ్డి, నవీన్, లక్ష్మీనారాయణరెడ్డి, రాజు, బెస్త ప్రసాద్, జెల్లి శ్రీనివాసులు, వెంకటప్ప, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పండి


రాయలచెరువు వద్ద రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


కోనుప్పలపాడులో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రోడ్‌షో

- ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి టీడీపీకి బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ తాడిపత్రి నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. మంగళవారం ఉదయం మండలంలోని నిట్టూరు, కమలపాడు, కోనుప్పలపాడు, చందన, నగరూరు, యాడికి గ్రామాల్లో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రచారం చేపట్టి రోడ్ షో నిర్వహించారు. నిట్టూరులో ఎమ్మెల్యేను నాయకులు రామాంజుల రెడ్డి, చలపతి రెడ్డి, జయకృష్ణ శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. రోడ్‌షో అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిట్టూరు బస్టాండు నుంచి గ్రామంలోకి రూ.20 లక్షలతో రోడ్ నిర్మించామన్నారు. 35 ఏళ్ల జేసీ సోదరుల పాలనలో నిట్టూరు, చిక్కేపల్లె, కోనుప్పలపాడు గ్రామాల్లో చిచ్చు పెట్టి ఎంతో మందిని కేసుల్లో ఇరికించారన్నారు. జేసీ సోదరులను నమ్మి ఎంతో మంది జీవితాలు నాశనమయిన విషయం ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గ్రామాల్లో ఎక్కడా హత్యలు , గొడవలు లేవన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ పథకాలు, సేవల కోసం కార్యాలయాలు, నాయకుల చుట్టూ తిరిగే పరిస్థితులు పోయాయన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వలంటీర్ల ద్వారా ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలోనే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజల ముంగిటకు పాలన చేర్చిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బాబు పాలనలో చుక్క నీరు లేక దిష్టి బొమ్మలా ఉన్న యాడికి కాలువ, రాయల చెరువు చెరువులకు జగనన్న ప్రభుత్వం మూడు సార్లు నీరు విడుదల చేయటంతో అడుగంటిన బోరుబావుల్లో నీరు రావటంతో రైతులు పంటలు పండించుకుంటు సంతోషంగా ఉన్నారన్నారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల పనితీరు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వలంటీర్ల పనితీరుకు ఎంత వ్యత్యాసం ఉందో అవ్వాతాతలకు తెలుసన్నారు. ఒకప్పుడు పింఛన్ డబ్బుల కోసం మండుటెండల్లో పడిగాపులు కాయాల్సి వచ్చేదన్నారు. జగనన్న సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి నెలా 1వ తేదీ నిద్ర లేవగానే వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. గత నెల టీడీపీ, జనసేన వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చేయకూడదని కోర్టుకు వెళ్లడంతో పింఛన్‌దారులు ఎంతో అవస్థలు పడ్డారన్నారు. 2014 నుంచి ఐదేళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రజలకు ఏమి మేలు చేశాడో చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. మళ్లీ అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీలు తెస్తామని చెప్పగలరా అని నిలదీశారు. ప్రతిపక్షాలు ఎన్ని కూటమిలు కట్టినా, ఎంతమంది కలిసి వచ్చినా మళ్లీ రాష్ట్రంలో జగన్ సీఎం అవుతారని, తాడిపత్రిలో తనదే గెలుపన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మనందరెడ్డి, రామాంజనేయులు రెడ్డి, జయకృష్ణ, బయపురెడ్డి, మల్లికార్జున, రామిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, కోనా వెంకటశివారెడ్డి, కోనా జగదీశ్వర రెడ్డి, రవికుమార్ రెడ్డి, బాలగంగయ్య, వెంకటరామిరెడ్డి, శివకేశవ రెడ్డి, నాగరాజు, రామాంజినేయులు, నాగేష్, సర్పంచులు ఉప సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జగన్‌తోనే పేదల అభ్యున్నతి


ప్రచారం నిర్వహిస్తున్న ఫయాజ్‌భాషా

తాడిపత్రి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే పేదల అభ్యున్నతి సాధ్యమని రాష్ట్ర మైనార్టీ నాయకుడు, వైఎస్సార్‌సీపీ కౌన్సలర్ హీరాపురం ఫయాజ్‌బాషా అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని 2,3 వార్డులు, మెయిన్‌బజార్, ఏటిగడ్డపాలెంలో ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీల్లో ఇంటింటికీ వెళ్ళి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించండి


ఓటు అడుగుతున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: అందరికీ సంక్షేమం అందాలంటే ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 3వ వార్డులో మంగళవారం ఆయన ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నాయన్నారు. సీఎం జగన్ వైపే ప్రజలు ఉన్నారని మరోసారి ఓటు ద్వారా రుజువు చేయాలన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి


గార్లదిన్నెలో ప్రచారం చేస్తున్న మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యమని అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శింగనమల ఎమ్మెల్యేగా వీరాంజనేయులు, అనంతపురం ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నా రు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రకాష్‌రెడ్డి, అట్టేశ్రీ నివాసులు, ఉప సర్పంచు షేక్షావలి, గోవిందరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

9న మండల సమావేశం

గార్లదిన్నె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి తెలిపారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో ఆరోగ్యం, తాగునీరు, పరిశుభ్రతపై చర్చ ఉంటుందన్నారు. సమావేశానికి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలన్నారు.

అనుకున్నదొక్కటి.. అయినదొకటి!

- టీడీపీలో చేరిన ఎంపీపీని వ్యతిరేకిస్తున్న 'తమ్ముళ్లు'


ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం: ఎంపీపీ సునీత ఆమె భర్త బుల్లే నారాయణస్వామి అనుకున్నదొక్కటి అయినదొకటి అయింది. వివరాలు.. ఎంపీపీ సునీత, ఆమె భర్త 2019 ఎన్నికల సమయంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. అప్పటి నుంచి వారికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పార్టీలో సముచిత స్థానం కల్పించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యాక స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆమెకు ఎంపీపీ పదవికి ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ఎంతోమంది సీనియర్ నాయకులున్నా వారికి అవకాశం కల్పించారు. అయితే వారు కృతజ్ఞత లేకుండా నమ్ముకున్న పార్టీకి ద్రోహం చేశారు.

సునీత చేరికను వ్యతిరేకిస్తున్న తెలుగు తమ్ముళ్లు

ఎంపీపీ, ఆమె భర్త రెండు రోజుల క్రితం జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. దీంతో మండల కేంద్రానికి చెందిన తెలుగు తమ్ముళ్లు పార్టీలోకి చేరిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవకాశవాదులైన వారు టీడీపీలో ఉంటే.. మేమంతా పార్టీ వీడాల్సి ఉంటుందని ద్విసభ్య కమిటీ ఎదుట తేల్చి చెప్పారు. దీంతో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు రామలింగారెడ్డి, మండల కన్వీనర్ అశోక్‌కుమార్ ఉమ్మడి జిల్లాల టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ కోవెలముడి రవీంద్రకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఎంపీపీ సునీత, ఆమె భర్త బుల్లే నారాయణస్వామితో పాటు శింగనమల మండలానికి చెందిన నగేష్‌కు టీడీపీతో ఎటువంటి సంబంధం లేదని, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

నార్పలలో ప్రచారం


నార్పలలో ప్రచారం చేస్తున్న సత్యనారాయణరెడ్డి

నార్పల: మండల కేంద్రంలో మంగళవారం అనంతపురం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగింది. అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన ఓటర్లను కోరారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శింగనమల ఎమ్మెల్యేగా వీరాంజనేయులు, అనంతపురం ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, నాయకులు బాలనాగి, శీను, బాషా, మస్నీలా, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ప్రచారం

తాడిపత్రిరూరల్: ఎమ్మెల్యే పెద్దారెడ్డి విజయం కోసం కుటుంబ సభ్యులు ప్రచారంలో జోరు పెంచారు. పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో ఎమ్మెల్యే పెద్దారెడ్డి సతీమణి రమాదేవి, 17వ వార్డులో పెద్ద కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి, 24వ వార్డులో పెద్దకోడలు సాయి అర్పితారెడ్డి, 20వ వార్డులో చిన్న కోడలు మౌనామృతారెడ్డి ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి తీసుకున్న కఠిన నిర్ణయాలతో మాట్కా, పేకాట, రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలు అంతమయ్యాయని ప్రజలకు వివరించారు. టీడీపీ గెలిస్తే మళ్లీ అంధకారమేనన్నారు.


ఓటు అడుగుతున్న కేతిరెడ్డి రమాదేవి


ఓటు అడుగుతున్న పెద్ద కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి


ప్రచారంలో పాల్గొన్న చిన్న కోడలు మౌనామృతారెడ్డి

పోలీసుల కవాతు

పెద్దపప్పూరు: మండలంలోని సమస్యాత్మక గ్రామమైన దేవునిఉప్పలపాడులో మంగళవారం తాడిపత్రి డీఎస్పీ చిన్నగంగయ్య ఆదేశాల మేరకు యాడికి సర్కిల్ సీఐ రోషన్, ఎస్‌ఐ శరత్‌చంద్ర నేతృత్వంలో కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎటువంటి సమస్య ఉన్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పుట్లూరు: మండలంలోని చింతకుంట, కందికాపుల గ్రామాల్లో మంగళవారం సీఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బీఎస్ఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించిన అనంతరం అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ హేమాద్రి పాల్గొన్నారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్

తాడిపత్రి: తాడిపత్రిలో ఏర్పాటు చేసిన ఎన్నికల ఫెసిలిటేషన్ కేంద్రంలో ఐదోరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. మంగళవారం 175 మంది పురుషులు, 68 మంది మహిళలు కలిపి మొత్తం 243 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రలో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల ప్రక్రియను ఆర్ఓ రాంభూపాల్‌రెడ్డి పరిశీలించారు.

వలంటీర్ల రాజీనామా

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని గాంధీనగర్ సచివాలయ పరిధిలో 24 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శోభారాణికి అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ నిష్పక్ష పాతంగా నిరుపేదల కోసం పని చేస్తుంటే టీడీపీ నాయకులు ఇబ్బంది పెడుతున్నారన్నారు. దీంతో రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీ విజయం కోసం పని చేస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవడంతోపాటు శింగనమలలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు గెలిపించుకుంటామన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం


యర్రగుంట్లలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గార్లదిన్నె: రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శింగనమల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును గెలిపించాలని పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని యర్రగుంట్ల, ముకుందాపురం, కొప్పలకొండ, కమలాపురం, కొట్టాలపల్లి, పెనకచెర్ల, డ్యాం తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విస్తృత ప్రచారం చేశారు. శింగనమల నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఓటేసి టీడీపీకి బుద్ధి చెబుదాం


రామకోటిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


పెద్దవడుగూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

పెద్దపప్పూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి టీడీపీకి బుద్ధి చెబుదామని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మంగళవారం పెద్దపప్పూరు, చిన్నపప్పూరు, రామకోటి కాలనీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్‌రెడ్డి, సీవీ రామన్ విద్యాసంస్థల చైర్మన్ బిందెల భాస్కర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, నామనాంకపల్లి రఘునాథరెడ్డి, ఎంపీటీసీ మేకల సరోజ, సర్పంచు ఓబులమ్మ, స్థానిక నేతలు జనార్దన్‌రెడ్డి, అశోక్ రెడ్డి, శివారెడ్డి, సంజీవరెడ్డి, నాగిరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, బండారు ప్రకాశ్, లక్ష్మీనారాయణయాదవ్, పుట్లూరు లక్ష్మీనారాయణ, అమర్‌నాథ రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: మండలంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అక్షయ కాలనీ, నరసింహాకాలనీ, మైయిన్ బజార్‌లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పెద్దారెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు.

టీడీపీ నుంచి వెల్లువలా వైఎస్సార్‌సీపీలో చేరికలు


వైఎస్సార్‌సీపీలో చేరిన పెద్దవడుగూరు మండలం కొండుపల్లివాసులతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: స్థానిక కార్యాలయంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పెద్దవడుగూరు మండలం కొండుపల్లికి చెందిన బాలగంగన్న, సురేష్‌బాబు, రమణ, ఓబుళయ్య, శ్రీరాములరెడ్డి, నారాయణస్వామి, గంగరాజు, ఆదినారాయణ, కుమారస్వామి, నరేష్, మునయ్య తదితరులు కలసి హరినాథ్‌రెడ్డి, రమణల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నందలపాడు నాయకులు..

తాడిపత్రిరూరల్: స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. నందలపాడుకు చెందిన బాబా పక్రుద్దీన్, , ఖాజా హుస్సేన్, మాబాష, ఇమామ్, మహమ్మద్, రఫీ తదితరులకు హర్షవర్ధన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి విజయం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు.

నీలాంపల్లిలో 10 కుటుంబాలు

బుక్కరాయసముద్రం: మండలంలోని నీలాంపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సూర్య నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం టీడీపీ నుంచి 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలోకి చేరినవారికి సీనియర్ నాయకులు ఆలూరి రమణారెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. షేక్ మదర్ వలి, బిల్లే లక్ష్మీనారాయణ, చాకలి నాగేంద్ర, చాకలి శేషుతో పాటు 10 మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపురాజుపల్లిలో ఆరు కుటుంబాలు

పెద్దవడుగూరు: మండలంలోని గోపురాజుపల్లికి చెందిన ఆరు కుటుంబాలను మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకట్రాముడు, నాగపుల్లయ్య, మిద్దె సూరన్న, పుల్లయ్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో గోపురాజుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


నందలపాడు వాసులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి


బీకేఎస్ మండలం నీలంపల్లివాసులకు కండువాలు వేస్తున్న ఆలూరి రమణారెడ్డి


వైఎస్సార్‌సీపీలో చేరిన పెద్దవడుగురు మండలం గోపురాజుపల్లి టీడీపీ కార్యకర్తలు

నేడు 'మన ఊరికి మన వీరా'

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి మంగళవారం తెలిపారు.ఉదయం 7.30 గంటలకు మండలంలోని కల్లూరులో నాయకులు, కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ప్రచారం ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సంజీవరెడ్డి సర్కిల్లో బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఈదురు గాలులకు దెబ్బతిన్న మామిడి తోటలు

తాడిపత్రిటౌన్: మండలంలో సోమవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు చిన్నపోలమడ, పెద్దపోలమడ, ఇగుడూరు, గంగాదేవిపల్లి, చుక్కలూరు గ్రామాల్లో మామిడి, అల్ల నేరేడు పంటలు దెబ్బతిన్నాయి. రూ. లక్షల్లో నష్టపోయినట్లు రైతులు కిట్టా, మేమనాథరెడ్డి, నాగరాజు, రామాంజి, బలరాముడు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.